
# అనుభూతి



పాలవాయి రాధిక

''నా భార్య పెళ్ళి, నువ్వు తప్పక రావాలి...'' అంటూ రాజేష్ పెళ్ళి పత్రికనందించిన మరుక్షణం కలా? నిజమా...? నమ్మలేకపోయాను. కాళ్ళ క్రింద భూమి గిర్రున తిరిగిపోయినట్టు, సూర్యుడు పడమర ఉదయించినట్టు... ఏదో... లోకంలో ఉన్నాననిపించింది.

భర్తకి, భార్య మళ్ళీ పెళ్ళి చేసుకోమని చెప్పడం చూశాం గానీ, భార్యని మరో పెళ్ళి చేసుకోమనే భర్త రాజేష్ ఒక్కడే ఉంటాడా? ఇదెక్కడి చోద్యం? వైతరణిలో అడుగుపెట్టిన పతిత, కాలి,

బూడిదవ్వక, స్వర్గాన్ని చేరుకున్నట్లుంది.

రాజేష్‌కేమైంది? పిచ్చిగానీ పట్టలేదుకదా...!

ఏరి, కోరి స్వప్నని పెళ్ళిచేసుకున్నాడు. ఇవాళే మైంది? పెళ్ళయి యేడాది కూడా దాటలేదు... సమ్ థింగ్ రాంగ్...

రాజేష్, నేను చిన్ననాటి మిత్రులం. నేనాడ దాన్నయిన్నా, ఏనాడూ వేరే దృష్టితో చూడలేదు. కలిసే చదువుకున్నాం, ఆటలాడుకున్నాం... తను ప్రేమించిన ఆడదానిపై మరొక మగపురుగు చూస్తేనే సహించని మగవాడు, ఏకంగా తన భార్యని మరొకరికిచ్చి పెళ్ళి చేస్తాననడం అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది.

నిరాడంబరంగా, ఉండాలని కోరుకునే రాజేష్‌లో దావాలనంలాంటి హాలాహలమేదైనా ప్రవహిస్తోందా?

రాజేష్ మనసు నాకు బాగా తెలుసు. 'రాజేష్ ప్రేమించిన స్వప్నలో ఉన్నదేంటో, నాలో లేనిదేంటో చెప్పమని' నిలదీసినపుడు నవ్వుతూ ''మనఃస్పందన'' అన్నాడు.

రాజేష్‌లో ఏ...దో... మార్పు.

బాధ కల్గినా, సంతోషం కల్గినా తట్టుకోలేడు. అన్నీ నాతో పంచుకునేవాడు. అలాంటి రాజేష్ గొప్ప రచయిత ఎలా కాగలిగాడనే సందేహం నాలో తలెత్తేది. ''కథ రాయాలన్నా, చిత్రం గీయాలన్నా గుండె గాయపడటమో, హృదయం నవ్వటమో జరగాలి. లేకపోతే మనస్సు గ్రీష్మాన్నో, వసంతాన్నో అనుభవించాలి'' అనేవాడు.

★ ★ ★

మరుసటి ఉదయం-

గంధర్వుల గానాలు వేదమంత్రాలై గర్జించే గగన మహల్ పూజల్లులు కురిపిస్తే, ఆహ్వానితులైన గౌరవనీయుల ఆశీస్సులతో అశోక్-స్వప్నల పెళ్ళి సంతకాల పంటతో రిజిష్టర్ ఆఫీసులో జరిగింది.

పెళ్ళికి మొదటి సాక్షి రా..జే..ష్. ఆ సాక్షులలో నేనూ ఉన్నాను. అతని 'లబ్ డబ్' మంటున్న గుండె చప్పుడు ఘోష నాకు మాత్రమే విన్పిస్తోంది.

రాజేష్‌తో మాట్లాడలేకపోయినా, అతని మనసు మాత్రం మౌనంగా రోదిస్తోంది. ఒక్కొక్కరి మనసులో రాజేష్‌పై ఒక్కో అభిప్రాయం విమర్శల రూపంలో నా కర్ణభేరిని బద్దలు చేస్తున్నాయి.

''డియర్ ఫ్రెండ్స్,

ఈరోజు ఈవినింగ్, మౌర్య హోటల్‌లో పార్టీ. ప్లీజ్ ఆల్ ఆర్ వెల్ కమ్'' అంటూ అశోక్, స్వప్నలతో కారులో వెళ్ళిపోయాడు.

''వెళ్తున్నా! నీతో ఒక్కసారైనా మాట్లాడలేక


## ముద్దాయి

''యువరానర్ ముద్దాయి ఈ హత్యను చాలా తెలివితో నేర్పరితనంగా చేసాడు.'' అన్నాడు లాయర్.

''మరీ నన్ను అంతలా పొగిడేయకండి.'' అంటూ సిగ్గుపడ్డాడు ముద్దాయి.

- సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి
(కొమరగిరిపట్నం)

మగాళ్ళు)

పార్టీకెళ్ళాలా? వద్దా?

ఇలాంటి పరిస్థితి ఏ భర్తకీ రాకూడదు.

రాజేష్ రాసిన 'స్వప్న సుందరి' నవలలో రాసినదే, ఇప్పుడతని జీవితంలో జరుగుతోంది. అతను రాసే ప్రతి పుస్తకం మార్కెట్‌కి రాదు, మార్కెట్టే అతని దగ్గరకు వెళుతుంది.

కాలక్షేపానికి నవలలు రాసేవాడు కాదు. ప్రతి రచనా ఎంతో ఆసక్తిగా, తన్మయత్వంలో మునిచి, జీవన సత్యాలను తెలియజెప్పి, వాస్తవ ప్రపంచాన్ని చూపేవాడు.

ఓసారి, ''నువ్వంటే నాకు చాలా ఇష్టం'' అన్నాను.

''ప్రేమ వేరు, స్నేహం వేరు'' నవ్వుతూ అనేవాడు.

స్నేహానికి, ప్రేమకి- ప్రేమకి, పెళ్ళికి- భార్యభర్తల సంబంధాలను జీవితానికి అన్వయింపజేసి, నగ్న సత్యాలను వివరించేవాడు. నడుస్తున్నా, తింటున్నా, ఎపుడూ ఏదో ఆలోచిస్తూనే ఉండేవాడు.

రాజేష్ చెప్పే మాటలు- ''తన సమస్యలకి కారణం మనిషి. సమస్యలను తీర్చుకొనే శక్తిలేక దేవుణ్ణి నిందించడం దేనికి? సమస్యలను సృష్టించుకునే మనిషి, తన సమస్యలకు పరిష్కారం తానే వెదుక్కోవాలి. కష్టాలను, కన్నీళ్ళను అధిగమించి, సూర్యుడిలా ప్రకాశిస్తూ, లోకానికి వెలుగుని చూపాలి. జీవిత పయనంలో ఒడిదుడుకుల్ని ఓర్పుతో జయించి, విజయాన్ని కైవసం చేసుకోవాలి.''

సృష్టికర్తవలె- తన కావ్యాలలోని రసజ్ఞతను, రమ్యాన్ని అసంఖ్యాకంగా వివరించేవాడు. ఆ కావ్యాలలోని పాత్రలుగానీ, ఏవైనా బ్రహ్మ దేవుడికి కూడా అంతుచిక్కేవి కాదేమో? అన్పించేది.

ఓ రచయిత అన్నట్టు- ''చదవగలిగితే ప్రతి మనిషి ఓ గ్రంథమే.'' రాజేష్ గురించి ఎంత చెప్పినా ఇంకా ఉంటుంది.


★ ★ ★

మౌర్య హోటల్ అంతా నవ్వుల పువ్వులతో, విరజాజి పూల పరిమళాలతో, వెల్లివిరిసే కుసుమ సరాగాలతో త్రిశంకు స్వర్గంలానే అన్పించింది. ఖరీదైన హోటల్లో, ఖరీదైన మనుషుల మధ్య- రాజేష్ యొక్క మహోన్నత వ్యక్తిత్వం- కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

అశోక్ వృత్తిరీత్యా జర్నలిస్ట్ కావడంచేత, అతని తోటి జర్నలిస్టులంతా హాజరయ్యారు. అశోక్-స్వప్నలిద్దరూ 'మహారాజ' కుర్చీలలో కూర్చొనియున్నారు. అందరూ జ్యూస్ తాగుతుంటే- ఒంటరిగా కూర్చొనివున్న రాజేష్ దగ్గరికి జైత్రయాత్రకి వచ్చారు జర్నలిస్ట్‌లు ప్రశ్నల వర్షం కురిపించడానికి.

నోరు విప్పాడు రాజేష్- ''రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకు- ఆ రాగం నాలో అపశృతి పలుకుతోంది. జీవనరాగం వందేళ్ళు పూర్తవ్వాలి గానీ, మధ్యలో ఆగిపోకూడదు. మనిషి రెండు కళ్ళల్లో దేన్నీ పోగొట్టుకోడానికి ఇష్టపడడు. నా జీవితానికి భార్య అడ్డుగోడ కాకూడదు. కానీ 'జీవితమే' నాకు అడ్డొస్తోంది. ఇక నాకు మనుగడేది...?

అదృష్టమో, దురదృష్టమో జరగరానిది నా జీవితంలో జరిగిపోయింది. మరణానికి ఆఖరి అంచున నిలబడ్డ నేను- 'నా' వాళ్ళ భవితవ్యాన్ని శూన్యం చేసిపోతే పుట్టగతులుండవు.




అందుకే నేనీ నిర్ణయానికి వచ్చాను.

పుట్టించిన తల్లిదండ్రులకి ఆఖరుదాకా ఏలోటు రాకుండా చేసాను. ఇక కట్టుకున్న దాన్ని వదలివేయడానికి కసాయోడిని కాదు, తనిష్టపడ్డ అశోక్‌తో ఆమె పెళ్ళి జరిపించాను.

'ద్రౌపతి'- పంచ పాండవులను భర్తలుగా ఎందుకు కోరుకుందో తెలుసా?

ఐదుగురు భర్తలతో కాపురం చేసిన పాంచాలి కూడా పతివ్రతేనా? ఎన్నో సందేహాలు మనకు కలుగక మానవు. అన్ని అర్హతలు, అరవై కళలు ఒక్కరికే రావు, అది ఒక్కరిలోనే ఉండవు.

ఒకరు సాహిత్యంలో మేటి అయితే, మరికొందరు గేమ్స్‌లో, మరికొందరిలో అందం ఉంటుంది. ఉదాహరణకు గాంధీకి అందం లేకపోయినా, అతని పట్టుదలతో సూర్యుడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించాడు.

స్త్రీలు- మగాడిలో అందం కోరుకుంటారు. తెలివితేటల్ని, ధైర్యాన్ని కోరుకుంటారు. మా స్వప్న- నాలోని సాహితీ సరస్వతిని, అశోక్‌లోని అందచందాల్ని ప్రేమించింది. అందుకే సగం పూర్తయిన ఫజిల్‌ని అశోక్‌లాంటి మహోన్నత వ్యక్తిచే పూర్తి చేయిస్తున్నా.

మరణపు చివరి అంచున నిలబడ్డనేను, ఈ కొద్దికాలం ప్రశాంతంగా, ప్రకృతి ఒడిలో కావ్యాలను రాసుకుంటూ జీవించాలని నా ఆశ! అభిలాష!!'' అన్నాడు.

ఏమాత్రం అతని ముఖంలో మృత్యుఛాయలు అగుపించడం లేదు. ఏదో సాధించాలన్న తపన, జీవితం మీది ఆశ... అతని కళ్ళల్లో ప్రతిఫలిస్తోంది. రెండు జీవితకాలాలకి పొందాల్సిన కీర్తి, ప్రతిష్ఠలు ఈ అనతి కాలంలోనే పొందాడు.

''సమాజాన్ని ఎదిరించినట్టు మీరు భావించడంలేదా? ఎలా ఫీలవుతున్నారు?'' ఓ జర్నలిస్ట్ అడిగాడు.

మనసులో 'పానకంలో పుడకల్లా వీళ్ళొకరు' అనుకున్నాను.

''గర్వంగా ఫీలవుతున్నాను. ముఖ్యంగా ఇక్కడ వధూవరులను అభినందించాలి. కుత్సిత భావంతో తనకు దక్కని 'ఆడదాన్ని' ఏవిధంగా

నాశనం చెయ్యాలని ఆలోచించే మగాళ్ళకి ఆదర్శంగా, భిన్నంగా జరిగిందీ సంఘటన. ఈ పెళ్ళిని సహృదయంతో ఆశీర్వదిస్తే కావల్సిం దేముంది?''

నేను, స్వప్న లిద్దరం భార్యాభర్తలుగా ఏనాడు బ్రతకలేదు. స్నేహితులుగా జీవించాం. అసలు పెళ్ళి అనేది జీవితానికి అవసరమా? పెళ్ళి చేసుకోకుండా జీవించలేమా? చాలా రోజులు ఆలోచించి రాసాను.

ఎటువంటి ప్రేమ, ఆప్యాయతలకి, బంధాలకి లోనుగాక, ఒంటరిగా జీవించగలిగే శక్తి ఏ కొద్దిమందికో ఉంటుంది. అలాంటి వ్యక్తులకు పెళ్ళే అవసరం లేదు. ఒక 'స్టేజీ' కొచ్చిన తర్వాత పెళ్ళనేది చాలా అవసరం.

''ఇంతకీ మీకొచ్చిన జబ్బు'' మళ్ళీ అడిగాడా జర్నలిస్ట్.

అందరూ ఊపిరి బిగబట్టి, రాజేష్ నోటిలోంచి వచ్చే మాటలకోసం ఎదురుచూస్తున్నారు.

''మనిషి ప్రాణం తీసుకుపోయే ఏ జబ్బయితేనేం నాకిపుడు చాలా సంతృప్తిగా ఉంది. తనను తాను నిరూపించుకోవాలి. అందరిలో ఒక్కరిగా కాకుండా, కొందరిలో ఒక్కడుగా పేరు తెచ్చుకొని, రాబోయే తరాల వారికి ఆదర్శం కావాలనేదే నా అభిలాష!!''

★ ★ ★

పార్టీ నుంచి ఇంటికొచ్చేలోగా, రాత్రి ఎనిమిదవుతోంది.

గుండె బరువుగా, హృదయాన్నెవరో పెకిలించి నట్టుగా, ఏవేవో పిచ్చి, పిచ్చి ఆలోచనలతో తల భారంగా ఉంది. మంచం మీద వాలిపోయాను.

ఆలోచనల అల అలా... వచ్చి తాకి, పలకరించి, వెళ్ళిపోయినపుడు, నాలో ఏదో తెలియని కలవరింత.

ఇంతలో-

తలుపు బాదిన చప్పుడు...

వెళ్ళి తలుపు తెరిచాను.

ఎ...దు..రు..గా- రాజేష్!

''మన ఊరెళదాం, వస్తావా?'

తలూపాను.

''రేపు మార్నింగ్ ఎనిమిదికి రెడీగా ఉండు'' అంటూ లోపలికి రాకుండానే, ఏమీ చెప్ప కుండానే వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినవైపే చాలాసేపు చూస్తుండి పోయాను.

★ ★ ★

ఉదయం ఎనిమిది కావస్తోంది.

స్కూటర్లో వచ్చాడు రాజేష్. అతన్ని చూడగానే తలుపుకి, తాళం వేసి, వెళ్ళి, అతని వెనకాల కూర్చోగానే స్కూటర్ మా ఊరివైపు పరుగులు తీసింది.

హైదరాబాదుకి ఓ పది కిలోమీటర్ల దూరంలో ఉన్న 'ముదిగల్లు' మా పల్లెటూరు. ఊరొదిలి వచ్చి, దాదాపు పదేళ్ళవుతున్నా, ఏనాడూ ఊరి మొఖం చూసి ఎరుగం.

ఇద్దరి మధ్య మౌనం.

ఊరి చివరనున్న స్కూలు దగ్గర స్కూటర్ని ఆఫ్ చేయగానే ఇద్దరం దిగాం.

వెళ్ళి, అతను చిన్నపుడు ఆడుకున్న పిట్టగోడమీద కూర్చోగానే, నేను వెళ్ళి అతని ప్రక్కన కూర్చొన్నాను. మా ఇద్దరి స్నేహానికి మధ్య ఎలాంటి ఆడ, మగ తేడా లేదు.

''రాజేష్, నువ్వెప్పటికీ అర్థంకాని ఫజిలేనా?''

అడిగాను.

''నా గుండెలో అగ్నిపర్వతం బద్దలైపోతోంది. పెళ్ళయినప్పటి నుంచి నాలో ఏదో తీరని అసంతృప్తి. స్వప్న, అశోక్‌ల 'అ..క్ర..మ' సంబంధం నాచేత వాళ్ళకీ పెళ్ళి జరిపించింది.

నా భార్య పతిత...

చేతకాని రాజేష్ వదిలేసాడు...

ప్రతిక్షణం వాళ్ళిద్దరి దృశ్యం నా కళ్ళ ముందు మెదలుతూంటే, కుమిలిపోయేకంటే, ఈ 'పెళ్ళే' బెటర్ అన్పించింది.''

''అయితే నీ చావు...''

''ట్రాష్...! మనిషి చావడానికి జబ్బే అవసరం లేదు, ఎపుడు చావాలనుకుంటే అపుడు చావొచ్చు.''

''...''

''నువ్వు, నాకు తోడుండగలవా?''

''రాజేష్, సంవత్సరం క్రితం 'తోడుంటాను' అని నువ్వని వుంటే ఈనాడు ఈ పరిస్థితి ఎదుర్కోవాల్సి వుండేది కాదు. నీకోసం జీవితాంతమేంకర్మ, మరు జన్మకైనా నీతోడే కావాలని కోరుకుంటాను.''

నామాట పూర్తి కాకుండానే, నా చేతుల్ని కళ్ళకద్దుకుంటూ, ''ఇంతకంటె గొప్పగా కృతజ్ఞతలు తెల్పడం నాకు తెలీదు'' అన్నాడు.

అతని కళ్ళతడి నా మునివేళ్ళకు తగిలింది.

ఆనందపు చివరి అంచును తాకిన ఫీలింగు నాకు!

''రాజేష్... ఒక్కమాట. ప్రేమించడంకంటే ప్రేమించబడటం గొప్ప. తనను ప్రేమించే వారితో రాజీపడిపోవాలిగానీ, అందని అంబరానికి అర్రులు చాచడం మంచిది కాదు.'' అన్నాను.

అతను ఆర్తిగా నావైపు చూసాడు.

అవే కళ్ళు... అదే చూపు... అదే స్పర్శ...

ఆస్వాదించగలిగే మనసుండాలిగాని, ఇంతకంటే అనుభూతులా?!

★

